క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు: మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన గొల్లపల్లి అంజనీకుమార్‌కు గుండె సంబంధిత ఆపరేషన్ కోసం రూ.1,50,000 వేల ఎల్‌వోసీని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జవ్వాజీ హరీశ్, నాయకులు జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామంలో ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లెన కొమురయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి దేవయ్య, మండల ఉపాధ్యక్షుడు కానిగంటి మల్లికార్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగల మధుసూదన్, మద్ది కొంరయ్య, తంశెట్టి రాజేశ్, పెట్టెం సంపత్, సుదగోని తిరుపతి, బుర్ర చంద్రకార్, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల కుమార్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



పత్రాలు అందిస్తున్న మృతుడి స్నేహితులు

రామడుగు: మండలంలోని షానగర్ గ్రామానికి చెందిన జంగిలి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. తనతో పదోతరగతి(2001–02) చదివిన స్నేహితులు రూ.31,300 సేకరించి పిల్లల పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను మిత్రుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సైండ్ల కరుణాకర్, మినుకుల శ్రీనివాస్, వడ్లూరి చారి, బూత్కూరి శంకర్, చిరుత శ్రీధర్, రామడుగు జగన్, కనకయ్య, చంద్రశేఖర్, కనుకరాజ్ పలువురు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ఎలక్ట్రిక్ బైక్



బైక్ అందిస్తున్న మాజీ సర్పంచ్ కరుణాకర్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్‌కు అల్లె రాంబాబు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన కూతురు దివ్యాంగురాలు కావడంతో కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతోంది. కళాశాలకు వెళ్లేందుకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ రూ.లక్ష విలువ చేసే ఎలక్ట్రిక్ బైక్‌ను సమకూర్చగా మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సామల హంసరెడ్డి,కుంట తిరుపతిరెడ్డి, బొడ్డు సుమన్ తదితరులు ఉన్నారు.

పుస్తెమెట్టెల అందజేత

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన పేదింటి ఆడపిల్లల వివాహం బుధవారం జరిగింది. తాజామాజీ సర్పంచు కంకణాల విజయేందర్‌రెడ్డి గ్రామానికి చెందిన పూదరి సాత్విక, జాతరగొండ రమ్య వివాహానికి హాజరై పుస్తెమెట్టెలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు.

పురుగుమందు వాడకంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రజిత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలోని రైతులకు పురుగు మందు వాడకంపై బుధవారం క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బీసీఐ ప్రాజెక్ట్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ సమన్వయకర్త రజిత మాట్లాడుతూ రైతులు క్షేత్ర ప్రదర్శన చేసి పురుగుల ఉధృతి ఎక్కువైనప్పుడు పురుగుకు సంబంధించిన ఒకే మందు స్ప్రే చేయాలని, రెండు లేదా అంతకన్న ఎక్కువ రకాల మందుస్ప్రే చేస్తే పెట్టుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు సైన్స్ ఆవశ్యకతను వివరించారు. సైన్స్‌కు సంబంధించిన మానకొండూర్ మండలం ఊటూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థి దశ నుంచి విజ్ఞాన శాస్త్రం పట్ల అవగాహన పెంచుకోవాలని పలువురు సూచించారు. సైన్స్ ఉపాధ్యాయును సన్మానించారు. విద్యార్థులు పాఠశాలల్లో ఎగ్జిబిట్‌లను ప్రదర్శించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు. సృజనాత్మకతతో సైన్స్‌పై పట్టు సాధిస్తే, ఆ రంగంలో విద్యార్థులు రాణిస్తారని డీఈవో జనార్దన్‌రావు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. నేర్చుకున్న విషయాలను ప్రదర్శించినప్పుడు మరింత ముందుకు అడుగులు పడతాయన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం నిర్వహించారు. భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందంటే అందుకు సైన్స్ కారణమన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించగా, అధ్యాపకులు సందర్శించారు. ప్రయోగాల పనితీరు, విధానం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పట్టుదలతో ప్రయత్నిస్తే ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారని సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ దిశగా శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాలలో జరిగిన సైన్స్ డే వేడుకలకు హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మానవ మనుగడకు ఉపయోగపడే సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య, అలుగునూర్‌లోని ఐరిస్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.



హుజూరాబాద్‌రూరల్ : విద్యార్థుల ప్రయోగాలను పరిశీలిస్తున్న అధ్యాపకులు



మానకొండూర్‌రూరల్: సైన్స్ టీచర్లకు సన్మానం



చొప్పదండిలో సైన్స్ ఎగ్జిబిట్‌ల ప్రదర్శన

నూతన కమిటీ

హుజూరాబాద్‌రూరల్: హుజూరాబాద్ టైలర్స్ సంక్షేమ సంఘం ఎన్నిక బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా రాయబారపుర రజనీకాంత్, ఉపాధ్యక్షుడిగా సొల్లు రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ శంకర్, సహాయ కార్యదర్శిగా పోగు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

నియామకం

సైదాపూర్: పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడిగా పైడిపల్లి రవీందర్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సహవికాస ప్రతినిధి కవిత తెలిపారు. మండలంలో 8 సంఘాలు, 3850 మంది సభ్యులతో రూ.4 కోట్ల నిధులతో కొనసాగుతుందన్నారు. వార్షిక మహాసభ అనంతరం మండల సమితి ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా రవీందర్, ఉపాధ్యక్షుడిగా బత్తుల భూమయ్య, 8 సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

సైదాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి విజేందర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1 నుంచి 30 వరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, టీకాలు వేస్తామని పేర్కొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

జమ్మికుంట: బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌లో ప్రారంభించి రూ. రెండువేల కోట్లు కేటాయించారని, పథకంలో 17,600 యూనిట్లు మంజూరు కాగా రూ.పది, ఐదు లక్షల వరకు మంజూరు చేశారని, బోగస్ కొటేషన్లు, జీఎస్టీ పేరుతో మధ్యవర్తులు లబ్ధిదారుల నుంచి రూ.రెండు లక్షల వరకు తీసుకున్నారని, సుమారు రూ.300 కోట్ల అవినీతి జరిగిందని విచారణ చేపట్టాలని సీఎం కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్‌కు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం ఫిర్యాదు చేశారు. జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అనుచరులు కోట్లాది రూపాయలు కమిషన్ పేరుతో దోచుకున్నారని, విచారణ చేపట్టి లబ్ధిదారులకు నిధులు కేటాయించాలన్నారు. రెండోవిడుత నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

ఆల్ ఇండియా హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



సాయికృష్ణ

రామడుగు: మండల కేంద్రానికి చెందిన టీఎస్ఎస్‌పీఐఆర్ మంచిర్యాల 13వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్, సీనియర్ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు అనుపురం సాయికృష్ణ ఈ నెల 26 నుంచి మార్చి 2 వరకు నాగాపూర్‌లో జరుగుతున్న 72వ ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్, హ్యాండ్‌బాల్ క్లస్టర్ గేమ్స్ 2023–2024 పోటీలకు ఎంపికయ్యాడు. సాయికృష్ణ ఎంపిక పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బాసరవేణి లక్ష్మణ్, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాసార్ల ఆనంద్‌కుమార్, రమణారావు, నమిలికొండ ప్రభాకర్, మూల వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్‌హెచ్‌డీ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఎగురవేస్తున్న ఎమ్‌హెచ్‌డీ నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డె రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలేశ్వరం సాల్మన్ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మాదిగల పక్షనా పోరాటం చేసింది ఎంహెచ్‌డీ ఒక్కటేనని అన్నారు. కార్యక్రమంలో దొడ్డె దిలీప్, రాజు, శ్రీరాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసం



అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ హర్జోత్‌కౌర్

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి శ్రీలక్ష్మీనరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఇందిరాదేవి తెలిపారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా కళాశాల కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.హర్జోత్‌కౌర్ రీసెర్చ్ మెథడాలజీ, ప్రాజెక్ట్ రిపోర్ట్ గురించి విస్తృత ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డా.జి.శ్రీనివాస్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.దినకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటుహక్కు బాధ్యతగా వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: యువత ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డీవైవో వెంకటరాంబాబు అన్నారు. పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బుధవారం నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్–యువశక్తి యూత్ అసోసియేషన్ రాజాపల్లి ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సరైన ఓటుతోనే దేశాభివృద్ధి, భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, యువ శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మునిగాల అశోక్ తదితరులు ఉన్నారు.

కేజీబీవీలో సందేశాత్మక సినిమా పదర్శన



మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్, టీచర్లు

జమ్మికుంట: కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని కేజీబీవీలో బుధవారం 'నిల్ బట్టె సనాట' అనే సందేశాత్మక సినిమా ప్రదర్శించారు. ఎంఈవో విడుపు శ్రీనివాస్ మాట్లాడుతూ పనిమనిషి పిల్లలు పనిమనుషులుగా కాకుండా కలెక్టర్ కావచ్చు అనే ఇతివృత్తంతో సినిమా ఉంటుందదన్నారు. చిత్రాన్ని పీపుల్ ఫర్ ఇండియా నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని అప్పుడే గొప్ప విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, టీచర్లు పాల్గొన్నారు.

వీడ్కోలు హంగామా



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గంగాధర: విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారని నరేంద్ర విద్యాలయం కరస్పాండెంట్ గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి నరేంద్ర విద్యాలయంలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రతిభ ఉంటుందని, దాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

బురదజల్లే ప్రయత్నం చేయొద్దు

జమ్మికుంట: రెండో విడుత దళితబంధు నిధులు విడుదల కోసం ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లగా తప్పుడు సమాచారంతో అక్రమంగా అరెస్ట్ చేశారని, తమకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, బురదజల్లే ప్రయత్నం చేస్తున్న నాయకులారా ఖబర్దార్ అంటూ దళితబంధు సాధన కమిటీ సభ్యులు కొలుగూరి సురేష్, మంద రాజేష్, కొలుగూరి నరేష్, రామంచ రాకేశ్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మద్దతు ఉందని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కొందరు నాయకులు ఉనికి చాటుకునేందుకు మమ్ములను వాడుకోవద్దని హితవు పలికారు. దళితబంధు కోసం పోరాటం చేస్తున్న వారిపై అవాకులు చేవాకులు పేలితే ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీల్లోని దళిత నాయకులు పార్టీ జెండాలు పక్కనపెట్టి దళితజాతి పక్షాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం

మానకొండూర్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత యాత్రలో మాట్లాడిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరించి దాడులకు పాల్పడటం సరికాదని బుధవారం బీజేపీ నాయకులు మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బండి సంజయ్‌కుమార్ ఆదరణను పొన్నం వర్గీయులు ఓర్వలేక పోతున్నారని, బండిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాపాక ప్రవీన్, ప్రధాన కార్యదర్శులు కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, రమేష్, యాట లక్ష్మారెడ్డి, వెల్మారెడ్డి రాజేందర్‌రెడ్డి, మార్కొండ రమేష్ పటేల్, సునంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

మానకొండూర్: గృహజ్యోతి, మహాలక్ష్మి గ్యారంటీలను ప్రారంభించడంతో మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులు గడవక ముందే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, సాయిరి దేవయ్య, వరహాల చారీ, గసికంటి సంపత్, రామిడి తిరుపతిరెడ్డి, రామిడి తిరుమల్‌రెడ్డి, కానిగంటి మల్లీకార్జున్, ఓదెలు, శ్రీధర్, కోంద్ర శంకర్, కోంద్ర సురేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: చొప్పదండిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. డీసీసీ వర్కింగ్ ప్రెజిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, ముద్దం గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మైండ్ డైవర్టు చేయొద్దు

సైదాపూర్: రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పైసా పని చేయని బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత కార్యక్రమంతో ప్రజల మైండ్ డైవర్టు చేయడానికి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడని, ఎంపీగా హుస్నాబాద్ నియోజకవర్గంలో చేసిన పనులు చెప్పమంటే సమాధానం చెప్పకుండా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు చేస్తే బీజేపీని ప్రజలు పట్టించుకోరనే పొంతన లేని విమర్శలు చేస్తున్నాడని, పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌కి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

జమ్మికుంట: పట్టణంలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 729 మంది విద్యార్థులకు 629 మంది హాజరయ్యారని కస్టోడియన్ అధికారి జెమ్స్ తెలిపారు.

హుజూరాబాద్:హుజూరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 309 మందికి 296 మంది విద్యార్థులు హాజరు కాగా, 13 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే కాకతీయ జూనియర్ కళాశాలలో 339 మంది విద్యార్థులకు గాను 302 మంది విద్యార్థులు హాజరయ్యారు కాగా 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

సంకటహర చతుర్థి వేడుకలు



తిమ్మాపూర్: పూజలో పాల్గొన్న భక్తులు



గన్నేరువరం: జంగపల్లిలో సాముహిక హోమాలు

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ పంచాయతీ పరిధి సుభాష్‌నగర్ వినాయక ఆలయంలో సంకటహర చతుర్థి వేడుకలు అర్చకుడు కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు భారీగా పాల్గొనగా సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి నెల చివరన వచ్చే సంకటహర చతుర్థి వేడుకలు ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, దావు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ ,రామ్ రెడ్డి, బాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, సంతోష్‌రెడ్డి, సంధ్య, జానకి, సరస్వతి, స్వప్న, లక్ష్మి, అపర్ణ, ప్రేమ, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామ మార్కండేయ దేవాలయంలో విగ్ర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం మయూరగిరి శ్రీమాన్ శ్రీనమిలికొండ రమణాచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. గణపతి పూజ, మహాకుంభ ఆరాధన, లోకకల్యాణార్థం సామూహిక హోమాలు, ఉత్సవమూర్తులకు అభిషేకం, ప్రతిష్ఠమూర్తులకు ఫలపుష్ప శయ్యాధివాసం వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పద్మశాలీ కులబాంధవులు పాల్గొని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రామకృష్ణమాచార్యులు, భరత్‌కుమారాచార్యులు, శ్రీకాంతాచార్యులు, శ్రీనాథాచార్యులు, కౌశికాచార్యులు, గీతాచార్యులు, రమేశ్‌స్వామి, తదితర వేదపండితులు పాల్గొన్నారు.

'దళితబంధు' ఎందుకు అందించలేదు



మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్‌బాబు, కృష్ణారెడ్డి, బాబు, రమేశ్, శంకర్, రేణుక, తదితరులు

హుజూరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో దళితబంధు ఎందుకు అందించలేకపోయారని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ బాబు ప్రశ్నించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు... సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల వేదికగా మరో రెండు పథకాలు ప్రారంభించడం సంతోషకరమని, త్వరలో మిగతా గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దళితబంధు విషయంపై రాద్ధాంతం చేస్తున్నారని, ఎన్నికలు సమీపిస్తున్నప్పుడే ఎంపీ బండి సంజయ్‌కి దేవుళ్ల గుర్తుకు వస్తారని, మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎంపీగా ఎన్ని నిధులు తీసుకువచ్చారో తెలిపాలని, సమావేశంలో పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి, నాయకులు బాబు, రమేష్, సారంగపాణి, శంకర్, రేణుక, చరణ్‌పటేల్, కిరణ్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులు



కుమారస్వామి



అక్షయ్‌కుమార్

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి కుమారస్వామి (24) జనవరి 25న ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో తండ్రి ఆరెల్లి మోహన్ ఫిర్యాదు మేరకు బుధవారం మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.ఆచూకీ తెలిసిన వారు 8712570778 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జమ్మికుంట: బీటెక్ విద్యార్థి అదృశ్యం కాగా బుధవారంకేసు నమోదు చేశామని ఎస్ఐ రాజేశ్ రాత్రి తెలిపారు. మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఆకుల అక్షయ్‌కుమార్ హుజూరాబాద్ మండలంలోని సింగాపురం కిట్స్ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. ఈ నెల 15న కళాశాలకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకెళ్లాడు. బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకి తెలియలేదని తండ్రి ఆకుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.


ఇసుక లారీలు పట్టివేత

జమ్మికుంట: ఓవర్‌లోడ్, అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు లారీలను పట్టుకొని కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. పట్టణంలోని కొత్తపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలో భాగంగా వరంగల్ జిల్లా ముత్తారం నుంచి జమ్మికుంట పట్టణం మీదుగా ఇసుక తరలిస్తున్న లారీలను పట్టుకున్నామని వివరించారు.

భూమి కబ్జా కేసులో ముగ్గురి అరెస్ట్

తిమ్మాపూర్: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సాయిల్ల బాలయ్యకు 4.20 ఎకరాల భూమి ఉంది. బాలయ్య సాదీలో ఉండగా(1992లో) 1.24 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన సాయిల్ల భీరయ్య, ఐలయ్య, ఎల్లయ్య, బైకని కనుకయ్య, చింతిరెడ్డి రాఘవరెడ్డి హుస్నాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ భూములకు జెన్‌కో సంస్థ రూ.4.48 లక్షల పరిహారం చెల్లించింది. వాటిని కూడా తీసుకున్నారు. ఈమేరకు బాలయ్య భార్య సాయిళ్ల మల్లవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితులు బీరయ్య, ఐలయ్య, బైకాని కనకయ్యను అరెస్టు చేసినట్లు ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపారు.

హైవోల్టేజీ మోటార్లతోనే విద్యుత్‌కు అంతరాయం



సాక్షి స్పందన

గంగాధర: మండలంలోని కురిక్యాల రెవెన్యూ పరిధిలోని వరదకాలువ సమీపంలో గల కేఎల్ ఎస్ఎస్–8 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో రైతులు వంతలు వారీగా విద్యుత్ వినియోగించుకుంటున్నారు. సమస్యపై 'పంటలు కాపాడుకోవడానికి..' అనే శీర్షికతో 'సాక్షి'లో మంగళవారం కథనం ప్రచురితమైంది. సమస్యపై ఏడీఈ వివరణ ఇచ్చారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ 5 హెచ్‌పీ మోటార్లు 23 వరకు ఎటువంటి అంతరాయం లేకుండా నడుస్తాయన్నారు. కానీ ఇక్కడి రైతులు వరదకాలువ నీటి కోసం 7.5హెచ్‌పీ హైవోల్టేజీ మోటార్లు వినియోగించడంతో పాటు దూరం లిఫ్టింగ్ చేయడం కారణంతో వోల్టేజి సమస్య తలెత్తుతుందన్నారు.